# 76. భద్రశైల రాజమందిరా

**పల్లవి :**

భద్రశైల రాజమందిరా శ్రీరామచంద్ర
బాహుమధ్య విలసితేంద్రియా శ్రీరామచంద్ర ॥భద్రశైల॥

**చరణములు :**

1. సంతత ప్రశాంతకారణా శ్రీరామచంద్ర
దంతివైరి మదవిదారణా శ్రీరామచంద్ర ॥భద్రశైల॥

2. కాంతికోటి రూపరాజితా శ్రీరామచంద్ర
ఘనసమస్త లోకపూజితా శ్రీరామచంద్ర ॥భద్రశైల॥

3. వేదవినుత రాజమండలా శ్రీరామచంద్ర
ధర్మకర్మయుగళ మండలా శ్రీరామచంద్ర ॥భద్రశైల॥

4. భూపతీసుతా మనోహరా శ్రీరామచంద్ర
భూరి దనుజ మండలీహరా శ్రీరామచంద్ర ॥భద్రశైల॥

5. భూసురాంగ దివ్య మండనా శ్రీరామచంద్ర
బలవధర్మ సాధ్య భండనా శ్రీరామచంద్ర ॥భద్రశైల॥

6. జనకమానసాబ్జ తోషణా శ్రీరామచంద్ర
ఘనసుతా సమాన భూషణా శ్రీరామచంద్ర ॥భద్రశైల॥

7. పతితపావనా జగన్నుతా శ్రీరామచంద్ర
పాకశాసనాది సోదరా శ్రీరామచంద్ర ॥భద్రశైల॥

8. సతత రామదాస పోషకా శ్రీరామచంద్ర
వితత భద్రగిరి నివేషకా శ్రీరామచంద్ర ॥భద్రశైల॥

## 76. ఖరహరప్రియ రాగం - ఆది తాళం (తిస్రగతి)

22వ మేళకర్త రాగం - సరిగమపదనిస - సనిదపమగరిస

**పల్లవి :**

i. రీగ మామ పాద పద నిద । పా ; పద । మద ప మగరీగస ॥
భద్ర శై ల రాజ మం .ది । రా . శ్రీ . । రా . మ చ ం . ద్ర . ॥

ii. రీగ మామ పాద పద నిద । పా ; దని । పద ని సా స ॥
భద్ర శై ల రాజ మం .ది । రా . శ్రీ . । రా . మ చంద్ర ॥

, గ రి స నిద ని ససరిస నిదపాదమ । పా ; దాసని । నిద ప మగరీగ స ॥
. బాహుమ . . ధ్య విలసి . తేం . ద్రి . । యా . శ్రీ . . । రా . మచ ం . ద్ర . ॥

iii. రీగ మామ పాద పద నిద । పా ; దని । సరి మ గ గరి ని ॥
భద్ర శై ల రాజ మం .ది । రా . శ్రీ . । రా . మ . చం ద్ర ॥

, గ రి స నిద ని స సరిసనిదపాదమ । పా ; నిరిసా । నిద పప మగరీగస ॥
. బా హుమ . . ధ్య వి లసి . తేం . ద్రి . । యా . శ్రీ . . । రా . మ . చ ం . ద్ర . ॥
భద్రశైల . . .

**చరణములు :**

1. ప దని దా దమ పా ద దాని । సా ; రిగ । పమ గరి సా స ॥
సం . త త ప్ర . శాంత కార । ణా . శ్రీ . । రా . మ . చం ద్ర ॥

నిదని సారి నీ రిస ని దామ । పా ; పనిద । మద ప మ గ రీ గ స ॥
దం తి వైరి మద . వి దార । ణా . శ్రీ . . । రా . మచం . . ద్ర . ॥
భద్రశైల . . .

2. పదని నిదమ పాద దాని । సా ; రిగ । పమ గరి సా స ॥
కాంతి కో . టి రూప రాజి । తా . శ్రీ . । రా . మ . చం ద్ర ॥

ద ని స సా రి ని రిస నిదపాదమ । పా ; పనిద । మదప మగరీగస ॥
ఘన స మ స్త లో . క పూ . . జి . । తా . శ్రీ . . । రా . మచ ం . ద్ర . ॥ భద్రశైల. . .

8. పదనినిదమ పాద నిద ని । సా ; రిగ । పమగరి సా స ॥
సతతరా . మ దాస పో . ష । కా . శ్రీ . । రా . మ . చం ద్ర ॥

దనిస సారి నిరిస నిదమ । పా ; పనిద । మదప మగరీగస ॥
వితత భ ద్ర గిరిని వే . ష । కా . శ్రీ . . । రా . మ చం . ద్ర . ॥ భద్రశైల. . .

(మిగిలిన చరణములు మొదటి చరణం వలెనే పాడుకొనవచ్చును)